ప్రజాశక్తి
మంగళవారం 9 జనవరి 2024
5
అనంతపురం



విలేకరులపై దాడి చేసిన వారిని శిక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అధికారపార్టీ ఉరవకొండలో ఆదివారం నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సందర్భంగా ఈనాడు విలేకరి ఎర్రిస్వామి, ఫొటోగ్రాఫర్ సంపత్‌లపై దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వారితో పాటు, ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులను సోమవారం ఓ ప్రకటనలో కోరారు. అధికారంలో ఉన్నవారు విమర్శలను సహించేపరిస్థితి లేకపోవడమే ఈ దాడులకు ప్రధాన కారణంగా బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. విమర్శనాత్మక వార్తలు రాయకుంటే పత్రికాస్వేచ్ఛ ఎలా కాపాడబడుతుందన్నారు. వార్తల్లో తప్పులుంటే చట్ట ప్రకారం ఎదుర్కోవాలే తప్ప భౌతికదాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.



వైసిపిలో నీటి మంటలు..!

- ◆ ఎస్సీ మహిళా ఎమ్మెల్యే నీళ్లు అడగకూడదా ?
- ◆ 'అనంత', తాడిపత్రి ఎమ్మెల్యేలపై సోషియల్ మీడియాలో ఆరోపణ
- ◆ శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వ్యాఖ్యలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికల వేళ వైసిపి ఎమ్మెల్యేల మధ్య 'నీటి' మంటలు చెలరేగాయి. ఎస్సీ రిజర్వు నియోజకవర్గమైన శింగనమలకు మహిళను తాను నీళ్ల అడగటం తప్పా అంటూ ఫేస్‌బుక్ లైవ్‌లో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఐదేళ్ల పూర్తయ్యి ఎన్నికలకు వైసిపి



సమయత్తమయ్యే మూడ్‌లో ఉన్న సమయంలో ఆమె చేసిన వాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ వార్తలు మీడియాలో రావడంతో సోమవారం ఉదయం మరో వీడియోను జొన్నలగడ్డ పద్మావతి విడుదల చేశారు. కొన్ని మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను వక్రీకరించాయని పేర్కొనడం గమనార్హం. మొత్తంగా ఆమె మాటల్లో ప్రధానంగా ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేలు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిలపై పరోక్ష ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారాయి.

పదవీకాలం ముగుస్తున్న సమయంలో ఉద్యమంపై సర్వత్రా చర్చ

అధికారం ముగుస్తున్న సమయంలో శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నీటిపై పోరాటం సాగిస్తామన్న చర్చను లేవనెత్తడం ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. నాలుగున్నరేళ్లలో ఏనాడూ నీటిపై ఇంత పెద్దఎత్తున మాట్లాడిన దాఖలాల్లేవు. వర్షాలు కూడా ఈ మూడున్నరేళ్ల కాలంలో బాగారావడంతో పెద్దగా సమస్య ఏర్పడలేదు. ఈ ఏడాది ప్రారంభం నుంచే వర్షాభావం నెలకొంది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సీజన్ ముగుస్తున్న సమయంలో పోరాటం చేస్తామని ప్రకటించడంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో ఎగువ భాగంలోనే నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి సమయంలో దిగువనున్న మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువకు నీరు విడుదల ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. చెరువుల లోకలేజేషన్ సాధించామని చెబుతున్న మాటలను పలువురు తప్పుబడుతున్నారు. లోకలైజేన్ చేస్తూ ఇచ్చిన జీవోలో హంద్రీనీవా ప్రధాన కాలువ ఆరు వేల క్యూసెక్కులకు పెంచిన తరువాత ఇవ్వాలని ఉందని గుర్తు చేస్తున్నారు.

ఎస్సీ మహిళా ఎమ్మెల్యే నీళ్లు అడగకూడదా.?

జొన్నలగడ్డ పద్మావతి మాటలు ఇలా...

'శింగనమల నియోజకవర్గంలో అత్యధికంగా ఆయకట్టుంది. ఈ నియోజకవర్గం పరిధిలో ఆయకట్టుకు నీరివ్వాలని సాగునీటి సలహా మండలి నిర్ణయం చేసినప్పటికీ ఇవ్వకుండా కొండలు, చెట్లకు తరలించుకుపోయారు. ఇది సక్రమంగా ఇవ్వమని అడగటం తప్పవుతోంది. అంతకు మునుపున్న ఎమ్మెల్యేలు ఎవరూ ఈ విధంగా అడగలేదు... నీవు మాత్రమే అడగటం ఏమిటీ అని అంటున్నారు. ఎస్సీ మహిళ అయిన తాను నీళ్ల అడగటం తప్పవుతోంది. బుక్కరాయసముద్రం చెరువులోకి నగరంలోని మురికి నీరు విడుదల చేయకూడదంటే ఒక వెటరన్ నాయకుడికి బాధ కలుగుతోంది. వర్షాలు అధికంగా పడినప్పుడు ఇబ్బంది కలుగటం లేదు. వర్షాలు పడని సంవత్సరాల్లో నీళ్ల కావాలంటే ముఖ్యమంత్రి కార్యాలయం వరకూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నియోజకవర్గంలోని చెరువులన్నింటికీ నీరిచ్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి జీవోలు తేగలిగాము. అయితే క్షేత్ర స్థాయిలో కొంత మంది నాయకులు, అధికారులు సహకరించడం లేదు. గేట్ల ద్వారా వృథాగా నీరుపోతుంటే మరమ్మతులు చేయలేని పరిస్థితులున్నాయి. అనంతపురం నగరంలో వందల కోట్లు ఖర్చు పెట్టి సిమెంటు రోడ్లపై రోడ్లు వేస్తున్నారు. ఏమీ ఉపయోగం దాని వలన. ప్రజలకు తిండిపెట్టే రైతుకు నీళ్ల ఇవ్వడానికి నిధులిచ్చేవారు లేరు. అదే విధంగా కుప్పంకు నీరు తీసుకెళుతున్నారుగానీ, ఇక్కడున్న రైతులకు నీరివ్వటం లేదని విమర్శించారు. కావున నీటి సాధన కోసం తాను చేపట్టబోయే ఉద్యమంలో అందరూ భాగస్వామ్యులవ్వాలి'. అంటూ జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు.

నా మాటలు వక్రీకరించారంటూ మరో వీడియో..

నా మాటలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మరో వీడియాను సోమవారం ఉదయం ఇందులో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తాను ఎక్కడా విమర్శించలేదని తెలిపారు. తాను విమర్శించినట్టు కొందరు కట్టుకథలు అల్లారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సహకారంతోనే ఇంత అభివృద్ధి చేసుకోగలిగామని వివరించారు. నీటి తరలింపునకు జిల్లాలో కొద్ది మంది అడ్డుపతున్నారని మాత్రమే తాను చెప్పానని తెలిపారు. సాగునీటి సలహా మండలి నిర్ణయాలు అమలు జరగడం లేదని మాత్రమేనని చెప్పానని వివరణిచ్చారు.



కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

మున్సిపల్ కార్మికుల కలెక్టరేట్ ముట్టడి

- ◆ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం
- ◆ అడ్డుకున్న పోలీసులు, తోపులాట
- ◆ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం
- ◆ సిపిఎం, ప్రజాసంఘాల మద్దతు
- ◆ కరోనాలో కాళ్లు మొక్కి.. ఇప్పుడు కడుపు కొడతావా..
- ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మరింత ఉధృతం అయ్యింది. సోమవారం నాడు జిల్లాలోని కార్మికులు అనంతపురం కలెక్టరేట్‌ను ముట్టడించారు. అన్ని మున్సిపాల్టీల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు ఇందులో పాల్గొన్నారు. సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ బైటాయించి మూడు గంటల పాటు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక సమయంలో కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు కార్మికుల మధ్య తోపులాట జరిగింది. కొందరు కార్మికులు కిందపడ్డారు. సమస్యలను పరిష్కరించమే ప్రభుత్వం ఇలా పోలీసులతో అడ్డగింతలు చేయడంపై కార్మికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ఆందోళనకు సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నాడు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ గేటు ఎదుట రోడ్డుపై బైటాయించి తమను రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనాలు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.నాగేంద్రకుమార్, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు లేకుండా ప్రభుత్వం పాలనను నడవగలదా అంటూ ప్రశ్నించారు. 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించుకుండా ప్రభుత్వం పట్టీపట్టనట్లు ఉందన్నారు. చర్చల పేరుతో ఏ ఒక్క డిమాండ్‌ను అమలు చేయకుండా సమ్మె విరమింపజేయాలని చూడటం సరికాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులు అడుగుతున్నది న్యాయమైన కోర్కెలే అని గొంతెమ్మ కోర్కెలేమి కాదన్నారు. తక్షణమే కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్మికులు తలుచుకుంటే ప్రభుత్వానికి సాగనంపడం ఖాయమన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు ఎర్రిస్వామి, తిరుమలేష్, ఆంజనేయులు, మల్లికార్జున, రాయుడు, వన్నూరప్ప, జగదీష్, వరలక్ష్మి, ఓబుళపతి, సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజా, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు ఆది, ఆజాంబాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు 'అనంత' తెలుగు భాష వైభవ సదస్సు

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలో మంగళవారం నాడు జరగనున్న 'అనంత' తెలుగు భాషా వైభవ సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో తెలుగు సాహితీమూర్తులను విశిష్ట స్థాయిలో పురస్కారాలు అందించి సత్కరిస్తున్నా మన్నారు. తెలుగు భాషకు సేవ చేస్తున్న వారు అనేకమంది ఉన్నారన్నారు. అనంత జిల్లా సాహిత్యానికి చారిత్రాత్మక ప్రదేశమని, ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఏ అవార్డు రానివారికి ఇప్పుడు సత్కరిస్తున్నట్లు చెప్పారు.. 10 మంది సాహితీ వేత్తలకు తెలుగు భాష సేవ జీవిత సాఫల్య పురస్కారాలతోనూ, 40 మంది తెలుగు భాష సేవా ప్రతిభ పురస్కారాల తోనూ, ఇంకా 40 మంది కవులు, కళాకారులను సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జయహో శ్రీకృష్ణదేవరాయ నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంద న్నారు. ఈ ప్రదర్శనను వీక్షించేందుకు తెలుగు భాషాభి మానులు, జిల్లా ప్రజలు తరలిరావాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సభా కార్యక్రమం, అతిథుల ప్రసంగాలు, పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, ఐఅండ్ పిఆర్ డిఐపిఆర్ఒ పి.గురుస్వామి శెట్టి, డిఈవో నాగరాజు పాల్గొన్నారు.

న్యాక్ గుర్తింపుతో పెరగనున్న ప్రమాణాలు

10, 11న జెఎన్‌టియులో న్యాక్ బృందం పర్యటన-ఉపకులపతి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

న్యాక్ గుర్తింపుతోనే జెఎన్‌టియు వర్శిటీలో నాణ్యతా ప్రమాణాలు పెరుగుతాయని ఉపకులపతి రంగజనార్ధన అన్నారు. సోమవారం స్థానిక నూతన పరిపాలన భవనం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ప్రతి కళాశాల నాక్ గుర్తింపు తప్పని సరి అన్నారు. ఈనేపథ్యంలో ఈనెల 10, 11వ తేదీల్లో న్యాక్ బృందం వర్శిటీలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా యూనివర్సిటీలోని వివిధ వసతులు, సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. ముఖ్యంగా ప్రతి విభాగాధిపతి వారి విభాగంలోని ముఖ్యాంశాలను ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. న్యాక్ నుంచి మంచి గ్రేడ్ వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, డైరెక్టర్ సుబ్బారెడ్డి, వర్శిటీ డైరెక్టర్లు, అనంతపురం, కళాశాల వైస్ ప్రిన్సిపళ్లు,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన పరిపాలన భవనం నుంచి పాలన

స్థానిక జెఎన్‌టియు నూతన పరిపాలన భవనము నుంచి వర్శిటీ పాలన ప్రారంభించినట్లు రిజిస్ట్రార్ సి.శశిధర్ తెలిపారు. ఇందుకు అందుకు అనుగుణంగా ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలు, ఇతర అధికారులు ఉత్తర, ప్రత్యుత్తరాలు నడపాలని సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. దీంతో విసి రంగజనార్ధనతోపాటు రెక్టర్ విజయకుమార్, ఇండస్ట్రీయల్ కన్సల్టెంట్ డైరెక్టర్ భారతి,యూనివర్శిటీ ఇంజనీర్లు, వర్శిటీ పాలక వర్గం తదితరులు ఆనందం వ్యక్తం చేశారు



సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

'ఎస్మా'ను తిప్పికొడతాం..!

- ◆ సమస్యలు పరిష్కరించమంటే బెదిరిస్తారా..?
- ◆ ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం
- ◆ మమ్మల్ని తొలగిచడం కాదు.. మా ఓట్లతో నిన్నే సాగనంపుతాం..
- ◆ సమ్మెలో అంగన్‌వాడీల ఆగ్రహం
- ◆ 24 గంటల దీక్షలకు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల మద్దతు



అనంతపురం కలెక్టరేట్ సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'కడుపుమండి హక్కుల సాధన కోసం రోడ్లెక్కాం. ఇలాంటి సమయంలో ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఎస్మా ప్రయోగించి బెదిరించడం దుర్మార్గం.. ఇలాంటి వాటికి భయపడేది లేదు.. ఐక్య పోరాటంతో ఎస్మాను తిప్పికొడతాం' అని అంగన్‌వాడీలు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాడు 28వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో వినూత్న పద్ధతుల్లో నిరసనలు తెలిపారు. ఎస్మా ప్రతులను భోగి మంటల్లో తగలబెట్టడం, మెడలో ఉరితాళ్లు వేసుకుని తదితర రూపాల్లో నిరసనలు తెలిపారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా విధించడాన్ని నిరసిస్తూ మూడు రోజులుగా కలెక్టరేట్ ఎదుట 24 గంటల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఒక్కొక్క రోజు 12 మంది చొప్పున కార్మికులు 24 గంటల పాటు పస్తులుంటూ శిబిరంలో ఎముకలు కొరికే చలిలోనే నిద్రిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారు. సోమవారం నాటి దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జనసేన పార్టీ జిల్లా నాయకులు బాబురావు, భవాని రవికుమార్, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, ఎస్‌యుసిఐ నాయకులు నాగముత్యాలు, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల హక్కులు అమలు చేయమని అడుగుతుంటే ఎస్మా ప్రయోగించడం ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. అంగన్‌వాడీలు కోరుతున్న ఆర్థిక పరమైన ప్రధాన డిమాండ్లను కాదని ఇతర అంశాలపైనే ప్రభుత్వ పెద్దలు చర్చలు జరపమనడం వారి ద్వంద నీతికి అద్దం పడుతోందన్నారు. మహిళలు రోడ్లపై వచ్చి పోరాడుతుంటే కనీసం ప్రజాప్రతినిధులుగా ఎవ్వరూ కూడా వచ్చి పరామర్శించిన పోపాన పోలేదన్నారు. ఏ ముఖం పెట్టుకుని రాబోవు రోజుల్లో అధికార పార్టీ నాయకులు ఓట్లు అడుగుతారని విమర్శించారు. ప్రభుత్వానికి పోలీసుల పహారాలో చట్టాలు అమలు చేస్తూ అన్ని వర్గాలనూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తూ తప్పులను సరి చేసుకోవాల్సింది పోయి, మొండిగా వ్యవహరించే ధోరణి చూస్తుంటే వైసిపి ప్రభుత్వానికి పతనం అయ్యే గడియలు దగ్గరపడ్డాయని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, కోశాధికారి జమున మాట్లాడుతూ ఎస్మాతో కార్మికులను తొలగిస్తామంటూ బెదిరిస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో మా ఓట్లతో ప్రభుత్వాన్ని తొలగించే శక్తి అంగన్‌వాడీలకు ఉందన్న సత్యాన్ని ముఖ్యమంత్రి గ్రహించాలన్నారు. వేతనాలు పెంచి సమ్మె విరమింపజేస్తే సరి, అలా కాదని ఎస్మాలతో బెదిరిస్తామంటే భయపడేది లేదన్నారు. సమ్మెలోకి దిగకముందే తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధం అయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రామాంజినేయులు, ముత్తుజా, అంగన్‌వాడీ కార్మికుల యూనియన్ నగర అధ్యక్షురాలు జయభారతి, అరుణమ్మ, రుక్మిణి, కాత్యాయని, నక్షత్ర పాల్గొన్నారు.

'చలి'ంచరేమి..?

దీక్షా శిబిరంలోనే అంగన్‌వాడీల నిద్ర

28 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చలించకుండా ఉందని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా అనంతపురం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన 24 గంటల దీక్ష సోమవారం రాత్రి కూడా కొనసాగింది. విపరీతమైన చలిలో అంగన్‌వాడీలు శిబిరం వద్దనే నిద్రించారు. కటిక చీకటి, పైగా చలిగాలిని భరిస్తూనే మహిళలు అక్కడ నిద్రించారు. తమ కష్టాలను చూసి అయినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'చలి'ంచాలని వారు విజ్ఞప్తి చేశారు.



దీక్షా శిబిరంలో రాత్రి చలిలోనే నిద్రిస్తున్న అంగన్‌వాడీలు

20వ రోజుకు చేరిన ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్అర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి జనసేన నాయకులు భవానీకుమార్, నాగేంద్ర, నజీర్, కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో డేటాఎంట్రీ ఆపరేటర్ బసవరాజు, వన్నూరు స్వామి, సిఆర్‌పిలు నగేష్, పుణ్యవతి, గోపాల్, రామాంజినేయులు, ఎంఐఎస్ ముక్కన్న, సుగుణ, మండల లెవెల్ అకౌంటెంట్ వరలక్ష్మి, మల్లీశ్వరి, మెసెంజర్ అరుణ, మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్మాకు బెదరం

కొనసాగిన అంగన్వాడీల ఆందోళన-ఉరితాళ్లు వేసుకుని, భోగిమంటల్లో ఎస్మా ప్రతులు వేసి నిరసన



ఉరవకొండలో ఉరితాళ్లు వేసుకుని నిరసన



పెద్దవడుగూరులో భోగి మంటల్లో ఎస్మా ప్రతులను వేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-విలేకరులు

అనంతపురంలో చేపట్టిన అంగన్వాడీలు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు జనసేన నాయకులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమ్మర నాగేంద్ర, రాపా ధనుంజయ, సంజీవరాయుడు, కిరణ్ కుమార్, సిద్ధూ, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ భాషా, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూరు మండల కేంద్రాల్లో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కూడా కొనసాగింది.ఇందులో భాగంగా ఉరవకొండలో ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. వీరికి సిపిఎం, సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్లు మధుసూదన్, విరూపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు విజయ, అరుణకాంతమ్మ, దుర్గాదేవి, రంగమ్మ, శ్వేతనాగు, సరోజమ్మ, బ్యులా, ధనలక్ష్మి, జ్యోతి, రామంజినమ్మ, లోకమ్మ, నాగమణి, శివశ్రీ, సువర్ణమ్మ, శశికళ, లక్ష్మీదేవి, కృష్ణవేణి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో భోగి మంటలు వేసి అంగన్వాడీలు నిరసన తెలిపారు. భోగి మంటల్లో ఎస్మా ప్రతులను వేసి వెంటనే ఎస్మా ప్రయోగాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, యూనియన్ నాయకులు నాగరాణి, భాగ్యలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెలుగుప్పలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగింది. వీరికి టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, అవులెన్న సర్పంచు రామ్మోహన్, శివ, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సత్యవతి, సెక్టార్ లీడర్లు తిలోత్తమ, మారుతమ్మ, కరివేషమ్మ, వరలక్ష్మి, రాధా, ఈశ్వరమ్మ, అలివేలమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

పామిడిలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ పామిడి సెక్టార్ యూనియన్ లీడర్ జయంతి, అంగన్వాడీలు నారాయణమ్మ, భారతి, జ్యోతి, యశోద, అనిత, సేకున్ బి, సోఫియా, రజియా, రెహానా, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో జీఓ 2 ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రేష్మా, గంగా, నాయకురాళ్లు నాగమణి, జూలీ, పార్వతి, మేరీ, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



రాయదుర్గంలో పొర్లుదండాలు

ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జీవో ప్రతులను సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దహనం చేశారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గుత్తిలో 28వ రోజుకు చేరుకుంది. సమ్మెకు జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం.రంగన్న, రైతుసంఘం నాయకుడు బి.రామకృష్ణ, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మల్లేష్, వి.నిర్మల, మండల కార్యదర్శి ఎన్.రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు పార్వతి, శారద, కళ్యాణి, బావమ్మ, శోభ, గంగ, తదితరులు పాల్గొన్నారు.

నార్పల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన సిడిపిఒ భారతి వచ్చి ప్రస్తుతం అంగన్వాడీలు విధుల్లోకి చేరాలని,



గుత్తిలో భోగి మంటల్లో ఎస్మా ప్రతులను వేస్తున్న అంగన్వాడీలు



గుంతకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

తర్వాత ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని సూచించారు.

పుట్లూరులో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగింది. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.వెంకటచౌదరి, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, నాగభూషణ్, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు జయలలితమ్మ, శశికళ, అనంతలక్ష్మి, రమాదేవి, అంగన్వాడీలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట మండలంలో 28 రోజులుగా సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మేరీ, సెక్టార్ లీడర్లు రాధిక, చంద్రకళ, మెహ్రూన్, రుద్రమ్మ, మల్లమ్మ, అంగనవాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె సోమవారం కూడా కొనసాగింది. వీరికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, ప్రాజెక్ట్ లీడర్ రమణమ్మ, సెక్టార్ లీడర్లు రత్నమ్మ, భారతి, ప్రమీలమ్మ, నాగేశ్వరమ్మ, లక్ష్మి, హరిప్రియ, లక్ష్మీదేవి, శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, వరలక్ష్మి, రమాదేవి, సరస్వతి, లక్ష్మీకాంతమ్మ, నాగమ్మ, రుసింగమ్మ, సుగుణమ్మ, ఓబుళమ్మ, చౌడమ్మ, నాగరత్న, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మెను కొనసాగించారు. వీరికి కాంగ్రెస్‌తో పాటు వామపక్ష పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో భాగంగా అంగన్వాడీలు రాయదుర్గంలో శిబిరం ముందు పొర్లుదండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మద్దతు తెలి పారు. ఎస్మాకు భయపడేది లేదని, డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ వర్కర్స్ మండల యూనియన్ అధ్యక్షులు రాధమ్మ స్పష్టం చేశారు. దీక్షలో సావిత్రి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

రఘురామయ్య, షరీఫ్‌కు తెలుగు భాషా సేవా ప్రతిభా పురస్కారాలు



ఆకుల రఘురామయ్య జూటూరు షరీఫ్

నార్పల : తెలుగు భాష సేవా ప్రతిభా పురస్కారానికి మండలానికి చెందిన ఆకుల రఘురామయ్య, జూటూరు షరీఫ్ ఎంపికయ్యారు. ఈమేరకు ఈనెల 9న జిల్లాకేంద్రంలోని జెఎన్‌టియు ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పురస్కారం అందుకునేందుకు రఘురామయ్యతోపాటు షరీఫ్ హాజరు కావాలని ఎపి అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు ఆహ్వానం పంపారు. పురస్కారానికి ఎంపికైన రఘురామయ్యకు పలువురు కవులు, కళాకారులు, సాహితీ సంస్థ ప్రతినిధులు, సేవాసంస్థ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

పామిడి : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాశక్తి రూపొందించిన నూతన క్యాలెండర్‌ను తహశీల్దార్ సునీతబాయి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం ప్రజాశక్తి కట్టుబడి ఉందన్నారు. ఆ దిశగానే కథనాలు రాయడం సంతోషకరమన్నారు. మున్ముందు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అనంతపురం : నగరంలోని మషాయక్ బోర్డు కార్యాలయంలో సయ్యద్ షాజ్ జకావుద్దీన్ హుసేని సాహెబ్ ఆదేశాల మేరకు నూతన డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మషాయాక్ బోర్డు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌ఛార్జి అబ్దుల్ మాలిక్, జిల్లా ఇన్‌ఛార్జి ఎస్.అలీ, జిల్లా ప్రెసిడెంట్ రోషన్ జమీర్ ఖాద్రి, మైనుద్దీన్ బాంగి అబ్బాస్ ఖాదిరి, సలీం షా ఖాదిరి, కాజా మొహిద్దీన్ షా ఖాదిరి, గౌస్ మొహిద్దీన్ షా ఖాదిరి, కరీముల్లా షా ఖాదిరి, ఆయతుల్లా షా ఖాదిరి, గౌసుల్లా షా ఖాద్రి, ఫజ్లుల్ భాషా ఖాదిరి, హిదాయతుల్లా షా ఖాదిరి, కుతుబుద్దీన్ షా ఖాదిరి, మహమ్మద్ సుహేల్ షా ఖాదిరి, అయాన్ బాషా షా ఖాదిరి, మహమ్మద్ రఫీ, హామద్ షా ఖాదిరి, మషాయాక్ బోర్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత జీవనం సాగించాలి : ఎస్ఐ

పుట్లూరు : త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా గ్రామాల్లో ప్రశాంత జీవనం సాగించాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కందికాపుల, చింతకుంట గ్రామాల్లో ఎస్ఐ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి గొడవలకూ వెళ్లకూడదన్నారు. ముఖ్యంగా అక్రమ మద్యం, మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే సైబర్ నేరాలు గురించి, డయిల్ 100 గురించి వివరించారు.

రౌడీషీటర్ల బైండోవర్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రాబోవు ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణ కోసం బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ఎంఆర్‌పికే ఎరువులు విక్రయించాలి

గార్లదిన్నె : ఎంఆర్‌పి ధరలకు రైతులకు పురుగు మందులు, ఎరువులను విక్రయించాలని గుత్తి ఎడిఎ వెంకటరాముడు సూచించారు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గార్లదిన్నె, కల్లూరు గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు తీసుకున్న ప్రతి రైతుకూ బిల్లులు ఇవ్వాలన్నారు. రికార్డులను సరిగ్గా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఓ దుకాణంలో ప్రభుత్వ అనుమతి, రికార్డులు సరిగా లేని రూ1,77,323 విలువజేసే 1694 కిలోల ఎరువులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ పాల్గొన్నారు.

బాబాయ్.. నోరు అదుపులో పెట్టుకో..!

ప్రభుత్వ విప్‌కు వైసిపి యువనేత నవీన్‌కుమార్‌రెడ్డి హితవు


రాయదుర్గం : సిఎం జగన్‌ను, వైసిపిని విమర్శించే విషయంలో నోరు అదుపులో పెట్టుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి ఆయన సోదరుని కుమారుడు వరికూటి నవీన్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం నవీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏనాడైనా కార్యకర్తలను కూర్చోబెట్టి వారి సమస్యలు విన్నారా అని ప్రశ్నించారు. కణేకల్లు పోలీస్‌స్టేషన్‌లో సొంత లారీ పట్టుకుంటే అక్కడ ఆందోళన చేసింది, మాట వినలేదని సబ్ రిజిస్ట్రార్‌ను వేధిస్తే ఆయన 6 నెలల పాటు సెలవు పెట్టింది, కర్నాటక నుంచి డీజిల్ తెచ్చి రాయదుర్గంలో అధిక ధరకు అమ్ముకున్నది కాపు కాదా అని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని చెప్పి కళ్యాణదుర్గంలో ఎందుకు తిరుగుతున్నారు. ఎంతమంది వెంట ఉన్నారు ఓసారి గమనించాలన్నారు. ఇకనైనా సిఎం జగన్‌ను, వైసిపిని విమర్శించడం మానుకోవాలని నవీన్‌కుమార్‌రెడ్డి కాపు రామచంద్రా రెడ్డికి సూచించారు.

పండ్లతోటల సాగుతో అధిక రాబడి

గుత్తి : నీటి లభ్యత ఉన్న గ్రామాల్లో రైతులు పండ్ల తోటలను సాగు చేస్తే అధిక రాబడి లభిస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరసింహారావు, ఏరువాక శాస్త్రవేత్త రామసుబ్బయ్య సూచించారు. సోమవారం మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో కరిడికొండ, ఊబిచెర్ల గ్రామ రైతులకు మామిడి తోటల సాగుపై ఉద్యానశాఖ, ఏపీఐఐఏటీపీ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు, నీటి పరీక్షల ఆధారంగా మామిడి తోటలను సాగుచేయాలన్నారు. 6 నెలల నుంచి రెండేళ్ల లోపు ఉన్న మొక్కలనే రైతులు తీసుకోవాలన్నారు. రైతులు మొక్కలను ఎన్నుకోవడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వెనియర్ గ్రాస్టింగ్ పద్ధతిలో అంటు కట్టిన మొక్కలను ఎంచుకోవాలన్నారు. గుంతలను మూడు అడుగుల లోతు తీయాలన్నారు. 100 కిలోల పశువుల ఎరువు, వర్మీకంపోస్టు, వేపచెక్క వంటి యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. మొగ్గ, పూత దశ, పచ్చిపూత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నెలసరి వారిగా రైతులు పాటించాల్సిన విషయాలను వారు తెలిపారు. గుత్తిలో ఉద్యానవన అధికారి అందుబాటులో ఉంటారని రైతులు సలహాలు, సూచనలు, ఏవైనా సందేహాలు ఉంటే తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఐఓ మిత్రవింత మాధవి, ఏఓ ముస్తాక్ అహ్మద్, వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ రామరంగారెడ్డి, వీఏఏ అజయ్, ఉపసర్పంచి ఆనందరావు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

టిడిపి సీనియర్ నాయకులు లాయర్ శ్రీనివాసులు



మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు లాయర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఉరవకొండ

రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని టిడిపి సీనియర్ నాయకులు లాయర్ వాల్మీకి శ్రీనివాసులు కోరారు. సోమవారం స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను టిడిపి ఆవిర్భావించినప్పటి నుంచి పని చేస్తున్నానన్నారు. యూనివర్సిటీలో తెలుగు విద్యార్థి సంఘం, పార్టీ అనుబంధం విభాగాల్లో పని చేశానన్నారు. అలాగే యువజన సంఘంతో పాటు టిడిపి అనుబంధ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులుగా కూడా పనిచేశానని వివరించారు. 1999లో టిడిపి తనను అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా కూడా ప్రకటించిందని, చివరి క్షణాల్లో కాలవ శ్రీనివాసులకు కేటాయించారని గుర్తు చేశారు. అయినప్పటికీ పార్టీని నమ్ముకుని పని చేశానన్నారు. తన సేవలను గుర్తించి అనంతపురం పార్లమెంట్ స్థానాన్ని తనకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు రాయంపల్లి నాగరాజు, గోవిందు, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పామిడి పంచాయతీలో నీటి పన్ను తగ్గించాలి




తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-పామిడి

పామిడి పంచాయతీలో నీటి పన్నులు తగించాలని వామపక్షాల నాయకులు కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఒఆర్‌డి శశికళకు సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, రైతుసంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు అనిమిరెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ రహీం మాట్లాడుతూ పామిడి నగర పంచాయతీగా ఉన్నప్పుడు నీటి పన్ను ఆరునెలలకు ఒకసారి రూ.420 మాత్రమే వసూలు చేసేవారన్నారు. సంవత్సరానికి రూ.840 మాత్రమే కట్టించుకునేవారన్నారు. అయితే 2021 నవంబర్‌లో తిరిగి పామిడి గ్రామ పంచాయతీగా మార్చారన్నారు. అప్పటి నుంచి రెండేళ్ల నుంచి నీటి, ఇంటి పన్నులు వసూలు చేయలేదన్నారు. అయితే 2023 డిసెంబర్‌లో నీటి పన్నులు చెల్లించాలని నోటీసులు ఇచ్చారన్నారు. నోటీసుల్లో సంవత్సరానికి రూ.840 ప్రకారం ఎన్ని సంవత్సరాలు పెండింగ్ ఉంటే అంత కట్టాలని చెప్పడం బాధాకరమన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు సంవత్సరానికి ఒకసారి రూ.240 మాత్రమే నీటిపన్ను వసూలు చేసేవారన్నారు. కావున ఈలెక్కన పన్నులు చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, గజ్జల దస్తగిరి, చౌడప్ప, అస్లాం బాషా, గఫూర్, ఓబుళయ్య, తదితరులు పాల్గొన్నారు.

'భూహక్కు'తో రైతులకు సంపూర్ణ అధికారం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



భూ హక్కు పత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంతో రైతులకు సంపూర్ణంగా మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం విడపనకల్ మండలంలోని ఎన్.తిమ్మాపురంలో 422 మంది లబ్ధిదారులకు భూరక్ష పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడో స్వాతంత్ర్యం రాకముందు భూసర్వే చేశారన్నారు. అయితే సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి, డ్రోన్ల సహాయంతో అత్యంత పారదర్శకంగా, దేశానికే దిక్సూచిగా నిలిచేలా వెబ్ ల్యాండ్‌లో, అడంగల్‌లో ఉన్న తప్పులను సరి చేశారన్నారు. తర్వాతా భూ తగాదాలు చాలా వరకూ తగ్గుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్, వీఆర్వో రంగస్వామి, ఛత్రానాయక్, వైసిపి నాయకులు ధనుంజయరెడ్డి, శివారెడ్డి, మేకల ఈరన్న, మాధవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పోస్ట్ వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, కోనప్పగారి జయరాముడు, కర్రెన్నగారి సుంకప్ప, తిమ్మారెడ్డి, అంపయ్య, నెట్టికల్లు, దుగ్గెన్న, మస్తాన్, పర్వప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో 'మెట్టు'కు పెరుగుతున్న మద్దతు




మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

విప్ కాపు రామచంద్రారెడ్డి వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఆ పార్టీ ఇప్పటివరకు అధికారికంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎవరినీ ప్రకటించక పోయినా ఆ పారీ నాయకులు, కార్యకర్తలు అనధికారికంగా ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని కలిసి సంఘీభావం తెలుపుతున్నారు. రాయదుర్గం అసెంబ్లీ టికెట్ మెట్టు గోవిందరెడ్డికి ఖరారైందన్న వార్తలు బలంగా వినిపిస్తున్నా అధికారికంగా ఇంతవరకూ ప్రకటించలేదు. కాగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరించమని ఇదివరకే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మెట్టుకు సూచించారు. అయితే అధికారికంగా ఇంతవరకూ ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. అయినప్పటికీ నియోజకవర్గంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం గోవిందరెడ్డిని కలిసి ఆయన నాయకత్వంలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని చెబుతున్నారు. సోమవారం కాపు రామచంద్రారెడ్డి సోదరుడు వరికూటి అంపారెడ్డి కుమారుడు యువ నేత నవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పట్టణ కన్వీనర్ ఆరవ శివప్ప, పౌరాలు శివ, కణేకల్లు ఎంపిపి సంధ్య, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, సోమలాపురం సర్పంచి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా వైసిపి గెలుపు కోసం పని చేస్తానని పేర్కొంటున్నారు.

నిరుపేదల అభివృద్ధే లక్ష్యం : ఎంపి



మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

ప్రజాశక్తి-కుందుర్పి

నిరుపేదల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి, ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. కుందుర్పిలో సోమవారం ఎంపిపి కమల నాగరాజు, ఎంపిడిఒ లక్ష్మీనరసింహ అధ్యక్షతన 'వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హులకు పింఛను మంజూరు కావాలంటే ఎవరో ఒకరు చావాల్సిందేనని, తెలుగు తమ్ముళ్లు ఆదేశించిన వాళ్లకు మాత్రమే పింఛన్లు వచ్చేవన్నారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానం మేరకు సిఎం జగన్ దశల వారీగా పింఛను మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచారన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎంపికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచి మారుతీశ్వరి రామ్మూర్తి, జడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపిపిలు భీమరెడ్డి, శ్రీలక్ష్మీ, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, కో ఆప్షన్ మెంబర్ ముజీవుల్లా, వాల్మీకి స్టేట్ డైరెక్టర్ పాలాక్షి, తహశీల్దార్ విజయ్‌కుమారి, చందన శివాజీ, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, వైసిపి నాయకులు, అధికారులు పింఛనుదారులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథికి మరో అవకాశం ఇవ్వండి

కళ్యాణదుర్గం : రాష్ట్రంలో సంక్షేమాన్ని అన్నివర్గాలకు అందజేస్తున్న సిఎం జగన్‌కు మరో అవకాశమిచ్చి వచ్చే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎంపి, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. కంబదూరు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎంపి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కంబదూరు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలను విస్మరించిన వైసిపి : కాలవ

రాయదుర్గం : టిడిపి హయాంలో నిధులు మంజూరు చేసి ప్రారంభించిన భవన నిర్మాణాలను వైసిపి ప్రభు త్వం పూర్తి చేయకుండా మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి తూట్లు పొడుచిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా సోమవారం కాలవ డి.హీరే హాల్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన షాదిమహల్ వద్ద ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో డి.హీరేహాల్ శివారులో రూ. 30 లక్షల వ్యయంతో షాది మహల్ నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. రాయదుర్గం పట్టణంతో పాటు కణేకల్లులో చంద్రబాబు పాలనలో ప్రారంభించిన షాదిమహల్ నిర్మాణాలను ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు.

నేరాలు ఘోరాలు

హత్యకేసులో నలుగురికి జీవిత ఖైదు

అనంతపురం : హత్యకేసులో నలుగురికి జవిత ఖైదు విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పునిచ్చారు. శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పాలాకుల చిన్న చౌడయ్య అలియాస్ చౌడప్ప హత్యకేసులో పాలాకుల సూర్యనారాయణ, పాలాకుల పెద్దన్న, పాలాకుల రామాంజినేయులు, పాలాకుల రామాంజినమ్మలకు జీవితాకాలపు కఠినగార శిక్షను విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. ఈ కేసులో ముద్దాల తల్లి అయిన పాలాకుల సాలమ్మపై సాక్ష్యం రుజువు కానందున శిక్షపడలేదు.. ఈ కేసులో సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఛార్జీ షీట్ దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరుపున రాచమల్లు హరినాథరెడ్డి వాదించారు కానిస్టేబుల్ సుంకన్న ఈ కేసులో సాక్షులను తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు. కేసు పూర్వాపరాల్లోకెళితే ఎస్సి కాలనీలో పక్కపక్కన ఇళ్లు ఉండే శ్యామల, రామాంజినమ్మల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతూ ఉండేవి. ఒక రోజు ఇంటి ముందు పేడ ఆలికే సమయంలో గొడవ జరిగింది. ఈ సమయంలో రామాంజినమ్మ తన తమ్ముళ్లు సూర్యనారాయణ, పెద్దన్న, రామాంజినేయులు, తల్లి సాలమ్మలను రెచ్చగొట్టింది. దీంతో సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటి ముందు శ్యామల, ఆమె భర్త ఆదినారాయణ నిలుచుకుని ఉండగా వేటకొడలి, రోకలిబండతో దాడి చేశారు. వీరిపై దాడి జరుగుతున్న సమయంలో ఆదినారాయణ తమ్ముడి చౌడప్ప అడ్డుకోవడంతో అతడిపైనా దాడి చేసి హతమార్చారు. ఈ హత్య 2018 ఫిబ్రవరి 11వ తేదిన చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ చేపట్టిన జిల్లాకోర్టు సోమవారం నాడు నలుగురు ముద్దాలకు యావజీవ కారాగార శిక్షను విధిస్తూ తీర్పునిచ్చింది.

కలెక్టరేట్ ముట్టడికి తరలిన మున్సిపల్ కార్మికులు

రాయదుర్గం : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల పిలుపుమేరకు సోమవారం రాయదుర్గం మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్లారు. స్థానిక పాత మున్సి పల్ కార్యాలయం వద్ద నుంచి ప్రత్యేక వాహనంలో 15 మందికి పైగా కార్మికులు అనంతపురం వెళ్లారు. వీరికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున వీడ్కోలు పలికారు.

నేడు ముస్లిముల ఆత్మీయ సదస్సు

రాయదుర్గం : ముస్లిం మైనారిటీల సమస్యలపై చర్చించడానికి మంగళవారం పట్టణంలోని అజీజియా షాదిమహల్‌లో ఉదయం 11గంటలకు ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మైనార్టీల ఓట్లు దండుకొని గద్దెనెక్కిన సిఎం జగన్‌రెడ్డి మైనార్టీలను దగా చేస్తున్నాడన్నారు. నాలుగున్నరేళ్ల నుంచి ముస్లిములకు జరుగుతున్న అన్యాయాలపై మైనారిటీ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు. 10-30 గంటలకు బళ్లారి రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి షాదిమహల్ వరకూ ఊరేగింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాలవ పిలుపునిచ్చారు.

హామీ మేరకు పింఛను చెల్లింపు

రాయదుర్గం : సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ల మొత్తాన్ని రూ. 3వేలకు పెంచారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన 19 పింఛన్ల ను సోమవారం ఆమె మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పాలకమండలి సభ్యులతో పాటు లబ్ధిదారు లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వలిబాషా, శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, చన్న వీరస్వామి, సాబిరబి, పద్మజ, శారద, లావణ్య, అజయ్‌కుమార్, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, వైసిపి ఇన్‌ఛార్జి శివ, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, శ్రీరామ్‌రెడ్డి, బషీర్, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశువుల షెడ్లకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం : పశువుల షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సాయం కోసం ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత పశు వైద్యశాలలో దరఖాస్తులు అందజేయాలని స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాల వైద్యాధికారి నవీన్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2 పశువుల షెడ్డుకు రూ. లక్ష , 4 పశువుల షెడ్డుకు రూ. 1.5లక్షలు, 6 పశువుల షెడ్డుకు రూ. 1.8లక్షలు కేటాయిస్తామని తెలిపారు. రైతుకి ఐదెకరాల లోపు భూమి ఉండాలన్నారు. జాబ్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు అందజేయాలన్నారు. ఈ విషయాన్ని గోపాల్ మిత్రలు, ఎహెచ్‌ఎలు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు పాడి రైతులకు తెలపాలని సూచించారు. ఒక్కో మండలానికి 50 యూనిట్లు కేటాయించామని, ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఉంటాయని తెలిపారు.

హమాలీల విరాళం

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని కోటలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనుల కోసం శ్రీలక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజుతో పాటు సభ్యులు సోమవారం రూ. 50వేలు విరాళం ఇచ్చారు. నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్పకు విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఆదిమూర్తి నగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాల 9 వ బ్రాంచిలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా సాగాయి. ఈ కార్యక్రమాలను ప్రారంభించిన ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చిన సందర్భంగా రైతులు ఘనంగా జరుపుకునే పండుగే సంక్రాంతి అన్నారు. తెలుగు పండుగ అయిన సంక్రాంతిని భోగి, సంక్రాంతి, కనుమ అంటూ మూడు రోజులు పండుగను జరుపుకుంటామన్నారు. ఇందులో భాగంగా పిల్లల వేషధారణలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంతగా, అకాడమిక్ జిల్లా కోఆర్డినేటర్ తిరుమలేసు, డీన్ గంగాధర్, ప్రైమరీ ఇన్‌ఛార్జి చంద్రకళ, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జి బత్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పుట్లూరులో ముగ్గుల పోటీలు

కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకలను ఎజిఎం సుబ్బారెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను వివరించారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులు, పిల్లల హరిదాసు వేషధారణలు, చిన్నపిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ ఎంతో కోలాహలంగా పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎఒ గోపాల్, డీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు, మహేష్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జిలు నీరజ, భారతి, తేజస్విని పాల్గొన్నారు.

అలాగే ఎటిపి-7 బ్రాంచిలో ప్రిన్సిపల్ పర్వీన్ అధ్యక్షతన సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎజిఎం సుబ్బారెడ్డి పండుగ విశిష్టతను వివరించారు. ఇందులో పిల్లల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రంగవల్లుల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రైమరీ ఇన్‌ఛాఇర్జ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే స్థానిక మూడవరోజులోని సాయి విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్ బాబు విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, రామ్, డాన్స్ మాస్టర్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. తర్వాత విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయలసీమ స్కూల్లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ముగ్గుల పోటీలను తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.


శ్రీచైతన్య 9వ బ్రాంచిలో సంక్రాంతి సంబరాలు

ఉరవకొండ : పట్టణంలోని ఎవిఆర్ పాఠశాలలో ప్రిన్సిపల్ విక్రమ్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రంగవల్లులు వేసి, భోగిమంటలు వేశారు. చిన్నపిల్లలు హరిదాసు వేషధారణలో అలరించారు. విద్యార్థులు గాలిపటాలతో కనువిందు చేశారు. రంగవల్లుల విజేతలకు ప్రిన్సిపల్ విక్రమ్‌బాబు బహుమతులు ప్రదానం చేశారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అతిథులు పండుగ విశిష్టతను వివరించారు. తర్వాత రంగవల్లులు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మల్లారెడ్డి, వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక, విశ్రాంతి ఉపాధ్యాయుడు నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయినులు సంధ్య, శైలజ, రషీదా, అఖిల, మమత, గౌతమి, ఎం.శైలజ, భారతి, రోజా, ఎర్రిస్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కోర్టు రోడ్డు శ్రీచైతన్యలో సంక్రాంతి సంబరాలు


ఉరవకొండ ఎవిఆర్ పాఠశాలలో భోగి మంటలు వేసిన అధ్యాపకులు

జాతి గర్వించదగ్గ దార్శనిక నేత బాబూ జగ్జీవన్‌రామ్

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జాతి గర్వించదగ్గ గొప్ప దార్శిణిక నేత అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ కొనిడాయారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్నివిగ్రహ దాత, వాల్మీకి సంఘం నాయకులు ఇంద్రావతి సురేంద్రతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ముందుగా స్థానిక ఆర్అండ్‌బి బంగ్లా నుంచి ప్రధాన రహదారి గుండా విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తన జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పార్వతమ్మ, సర్పంచి లలిత, కౌకుంట్ల సర్పంచి అంజలి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, డివిజన్ నాయకులు వెలుగొండ ఓబన్న, జిల్లా పార్లమెంట్ సభ్యులు రాయంపల్లి వెంకటేశులు, నియోజకవర్గ అధ్యక్షులు జె.చెన్నప్ప, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, కౌకుంట్ల రవి, నాయకులు అక్కులప్ప, లక్ష్మీనారాయణ, సుంకన్న, తిమ్మరాజు, వన్నూరుస్వామి, ఎంపిపి నరసింహులు, మాజీ ఎంపిపిలు ఏసీ ఎర్రిస్వామి, తిప్పయ్య, దివాకర్, ప్రసాద్, సురేష్, గంగాధర్, గంధం సీను, వరప్రసాద్, ప్యాపిలి భీమా, తదితరులు పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ర్యాగింగ్, దిశా యాప్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. అలాగే బాల్య వివాహాలు చేయడం ద్వారా అనేక దుష్ప్రరిణామాలు ఎదురవుతాయన్నారు. అలాగే విద్యార్థినులు ఆటోలు, బసుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికిగానీ, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేష్, పీడీ శ్రీనివాస్, ఉపాధ్యాయనీయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు ు పాల్గొన్నారు.


నార్పలలో మాట్లాడుతున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

పుట్లూరు : మండలంలోని శెనగలగూడూరు జెడ్పీ హైస్కూల్‌లో ర్యాగింగ్‌పై విద్యార్థులకు ఎస్ఐ దిలీప్‌కుమార్ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈవ్ టీజింగ్‌తోపాటు వివిధ సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఎరుకులను బలోపేతం చేయడమే ధ్యేయం

ఉరవకొండ : ఎరుకుల కులస్తులను అన్నిరంగాల్లో బలో పేతం చేయడమే ధ్యేయంగా ధ్యేయమని ఎపి ఎరుకుల సేవాసంఘం రాష్ట్ర కార్యద ర్శి కోలేగుండ్ల శేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చి 75ఏళ్లు దాటుతున్నా ఎరుకులు కులస్తులు రాజకీయంగా, ఆర్థికం గా, సామాజికంగా, విద్యాభివృద్ధిపరంగా వెనుక పడ్డారన్నారు. వారందరూ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎపివైఎస్‌ఎస్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాకే వసంత్, ప్రధాన కార్యదర్శిగా సాకే.పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా వై.వీరేంద్ర, వై.గంగన్న, సెక్రటరీలుగా సుబ్బరాయుడు, వై.నరసింహులు, మహేంద్ర, జాయింట్ సెక్రటరీలుగా వై.వీరేష్, శేషాద్రి, వై.ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వై.అజ్జప్పతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

గుత్తి : నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే అధికారులు, కార్మికులను ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదన్నారు. రైల్వే రంగాన్ని ప్రయివేటుపరం చేసే నిర్ణయాన్ని విరమి ంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే గుత్తి డివిజన్ షెడ్ బ్రాంచి కార్యదర్శి సురేష్ బాబు, నాయకులు కుళ్లాయప్ప, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్, కృష్ణమోహన్, నారాయణ, గుత్తి రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు గజేంద్రసింగ్ పాల్గొన్నారు.